**Eenadu**

# ఫిబ్రవరి 21 నుంచి టెట్

## మంత్రి గంటా ప్రకటన

ఈనాడు, అమరావతి: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)ను ప్రభుత్వం మరోమారు వచ్చేనెల 21వ తేదీకి వాయిదా వేసింది. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా.. దీన్ని 16రోజులు వాయిదా వేశారు. పరీక్ష సన్నద్ధతకు మరింత సమయం కావాలని అభ్యర్థుల నుంచి వస్తున్న వినతుల మేరకు వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, వారు మరింత చదువుకునేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుందన్నారు. టెట్‌కు మొత్తం 4,46,833మంది దరఖాస్తు చేశారు. వీరిలో పేపర్-1(ఎస్జీటీ)కి 1,80,749మంది, పేపర్-2(ఎస్ఏ)కి 2,12,794మంది, పేపర్-3(భాషాపండితులు)కు 53,290మంది దరఖాస్తు చేశారు.

### సవరించిన షెడ్యూల్

**హెల్ప్ డెస్క్ సేవలు:** మార్చి 3వరకు

**దరఖాస్తులకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ:** ఫిబ్రవరి 17వరకు

**ఆన్‌లైన్ మాక్ పరీక్ష:** ఫిబ్రవరి 9నుంచి

**హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడ్:** ఫిబ్రవరి 10నుంచి

**పరీక్షల నిర్వహణ:** ఫిబ్రవరి 21నుంచి మార్చి 3 వరకు

**ప్రాథమిక 'కీ' విడుదల:** మార్చి4న

**అభ్యంతరాల స్వీకరణ:** మార్చి 4నుంచి 9వరకు

**తుది 'కీ' విడుదల:** మార్చి 12న

**ఫలితాలు విడుదల:** మార్చి 16న